ARK MEDIA
SUBSCRIBE

TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల ఆనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 154 | గురువారం, జూన్ 25, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...
నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..
సంప్ర : 94932 72754

# దుమాల శ్రీ ఎల్లమ్మ తల్లి గుడి సమీపంలో భారీగా ఇసుక డంపు

**ఏలాంటి నిర్మాణం లేదు అనుతులు లేవు ఈ డంపుఏంటీ**
**ఆందోళన వ్యక్తం చేస్తున్న గౌడ యాదవ రజక సంఘాల ప్రతినిధులు**



నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 24 :

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ శివారులోని శ్రీ ఎల్లమ్మ గుడి సమీపంలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనుగందుల నర్సయ్య వ్యవసాయ భూమిలో భారీగా ఇసుకను డంపు చేసింది గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అని తెలిసింది దీనిపై స్థానిక సర్పంచ్ శరవిందును వివరణ కోరగా కోళ్ల ఫారం నిర్మించడానికి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని నిర్మాణానికి ఇంకా అనుమతి ఇవ్వలేదని తెలిపారు, ఈ విషయంలో తాసిల్దార్ సుజాత ను వివరణ కోరగా కోళ్ల ఫారం నిర్మాణం కోసం డిడి కట్టినందున ఇసుక కు అనుమతి ఇవ్వడం జరిగిందని ఆమె చెప్పారు అక్కడ నిర్మాణం పనులు జరగడం లేదు కదా మేడం 60 ట్రాక్టర్ ట్రిప్పులకు పైగా ఇసుక డంపు చేసి ఉందని ఆమె దృష్టికి తీసుకుపోగా నిర్మాణాలు జరిగే కాడికి వెళ్లి ప్రతిదీ చూస్తామా నిర్మాణం కోసం ఆన్లైన్లో డీడీలు కడితే అవసరమున్నవారికి ఇసుక రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు, ఇసుక డంపు చేసిన వ్యక్తి పేరు చెప్పాలని అడగగా ఈరోజు తాను ఆఫీసుకు రాలేదని ఆయన పేరు నాకు తెలియదంటూ ఆమే మాట దాటవేసింది కోళ్ల ఫారం షెడ్ కు గ్రామపంచాయతీ అనుమతులు లేనప్పుడు తహసిల్దార్ 60 ట్రాక్టర్ ట్రిప్పులకు పైగా ప్రస్తుతం అక్కడ ఉన్న ఇసుక డంపు చేసుకోవడానికి అనుమతులు ఎందుకు ఇచ్చిందో అర్థం కావడం లేదు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు చేసుకుంటున్నాం ఐదు ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక కావాలంటే అనుమతి ఇవ్వని తహసిల్దార్ 60 ట్రిప్పులకు పైగా ఇసుక డప్పు చేసుకోవడానికి ఎలా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా దుమాల శ్రీ ఎల్లమ్మ గుడి కి సంబంధించిన స్థానిక గౌడ సంఘం వారు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి సంబంధించిన యాదవ సంఘం వారు శ్రీ మడేలమ్మ గుడికి సంబంధించిన రజక సంఘం వారు తమకు సమీపంలో కోళ్ల ఫారం నిర్మించవద్దని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, సమీపంలో కోళ్ల ఫారం నిర్మించినట్లయితే దుర్వాసన వస్తుందని దీంతో ఆలయాల వద్దకు పండగలు చేసుకోవడానికి వనభోజనాలకు గ్రామస్తులు రాలేకపోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ పాలకవర్గం సభ్యులు ప్రజల ఇబ్బందులను గుర్తించి కోళ్లఫారానికి అనుమతి ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనట్లు తెలిసింది.

# అంధకారంలో ఎస్సీ కాలనీ...

సిరిసిల్ల జూన్ 24 (నేటి ప్రభాత దర్శిని)

సిరిసిల్ల పట్టణంలో సుభాష్ నగర్ కు చెందిన ఎస్సీ కాలనీలో సుమారు 20 . నుంచి 30. కుటుంబాలు. కుటుంబ సభ్యులతో జీవిస్తున్నారు. ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ. గత కొన్ని సంవత్సరాలుగా అదే ప్రభుత్వాలు. అధికారంలో లేనప్పటి నుండి ఇప్పటివరకు ఎస్సీలకు సంబంధించిన కరెంటు బిల్లులు మాఫీ అనే నినాదంతో అప్పటినుండి ఇప్పటివరకు అందరికీ కట్టుకుంటూ కొందరు కట్టలేకపోయారు. అలా అందరికీ బిల్లు వేళలో ఉండడంతో విద్యుత్ అధికారులు ఈరోజు. ఎస్సీ కాలనీ వాళ్ళ కుటుంబాలకు అసలు ఏమి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వారి ఇల్లులలో. విద్యుత్ సరఫరా నిలిపివేశారు. తద్వారా. ఎస్సీ కాలనీలోని వారందరూ కలిసి. వార్డు సభ్యులైన దారుణం అరుణ లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్లా గా. కాలనీ వాళ్ళందరిని పిలిపించి ఆఫీస్ వాళ్ళ దృష్టికి తీసుకువెళ్లి. సమస్యపై మాట్లాడి. విద్యుత్ సరఫరా చేయాలని పైనున్న అధికారులు వార్డు సభ్యులు సూచన మేరకు. విద్యుత్ వారు వచ్చినారు ఇందులో విశేషమేమిటంటే. వారి ఒత్తిడి మేరకు వాడకట్టులో వచ్చిన వారి ఒత్తిడి మేరకు కొద్దిగ గొప్ప ఐదు నుంచి పది లోపు 2000 గాని 3000 గాని 10000 గానీ కొందరు బకాయిలు చెల్లించినారు మిగతా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కొన్ని కొన్ని కడతామని చెప్పుకొని వచ్చినారు. అలాగే వార్డు కౌన్సిలర్ అందరి ఇండ్లకు యధావిధిగా విద్యుత్ సరఫరా చేయాలని తర్వాత కట్టుకుంటారని చెప్పినారు. దానికి విరుద్ధంగా విద్యుత్ సిబ్బంది కనీసం కనికరించకుండా విద్యుత్ నిలిపివేయడంతో. ఎస్సీ కాలనీ ఇండ్లలో. కొంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు చిన్నపిల్లలు చాలామంది ఉన్నారు కనీసం కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారు దయచేసి అధికారులు చొరవ తీసుకోవాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు. ఇంత దురుసుగా సిబ్బంది ప్రవర్తిస్తున్నారని. కాలనీవాసులు వాపోతున్నారు ఎవరి మాట కూడా వీరు లెక్క చేయట్లేదు. గమనించగలరు. ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపి వేసేముందు నోటీసులు జారీ చేయాలని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు నోటీసులు చేయకుండానే కరెంటు కట్ చేయడం తో వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇలా నోటీసులు ఇవ్వకుండా కరెంటు కట్ చేస్తే మేము సెస్ ముందే ఆత్మహత్య చేసుకుంటామని వార్డు ప్రజలు వాపోతున్నారు



# నూతన కలెక్టరేట్లో.. పలు నిర్మాణాలకు శంకుస్థాపన





**హాజరైన ఎమ్మెల్యే, మేయర్, సుడా చైర్మన్**

నేటి ప్రభాతదర్శిని కరీంనగర్ జూన్ 24 :

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ కరీంనగర్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద హెలిప్యాడ్ నిర్మాణం, సర్వీస్ రోడ్డు, హెలిప్యాడ్ కు ప్రవేశ ద్వారం ఏర్పాటు చేసేందుకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. 53 లక్షల రూపాయల సుడా నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణాలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొత్త కలెక్టరేట్ నుండి ఈశాన్యం గేట్ వరకు రహదారి అభివృద్ధి పనులు గార్డెన్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రెండు పనులను కోటి ఇరవై లక్షలతో చేపట్టనున్నారు. ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ నిర్ణీత కాలవ్యవధిలోగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ జిల్లా వాసులకు ఇలాంటి మౌలిక వసతుల కల్పన ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ ఆర్ అండ్ బి ఈ నరసింహ చారి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

**ఒకేసారి ఐదు కేసుల కొట్టివేత**
**2019 నాటి కేసుల నుంచి రేవంత్ రెడ్డికి విముక్తి**
**ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల్లో క్లీన్ చిట్**
**2019 హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన కేసులు**
**ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలపై విచారణ**
**కేసుల కొట్టివేతతో రేవంత్‌కు ముగిసిన న్యాయపరమైన చిక్కులు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై నమోదైన ఐదు కేసులను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన ఐదు వేర్వేరు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పును వెలువరించింది. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తరపున చురుకుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో, రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పును ప్రకటిస్తూ, ఐదు కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు చట్టపరంగా ముగింపు పలికినట్లయింది.

నేటి ప్రభాతదర్శిని
TS 24 0026809
www.netiprabhatadarshini.in 94932 72754



# ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి



బీర్కూర్ మండల కేంద్రంలో ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ట్రాక్టర్ ను రివర్స్ చేస్తుండగా వెనకాల ఉండి సూచనలు ఇస్తున్న సల్లు (23) అనే యువకుడుకి బలంగా ట్రాలీ తగలడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. కన్న కొడుకు కనిపించని లోకానికి పోవడంతో సల్లు కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. బీర్కూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

**పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ**





వేములవాడ, జూన్ -24

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందించాలి





**ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎస్ ఐ ఆర్ పై ఆర్డీవోలు, తహసీల్దార్లు, సీడీపీఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష**


నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, జూన్ -24

జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై జిల్లాలోని ఆర్డీవోలు, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పరిధిలోని తహసీల్దార్లు(ఏఈఆర్ఓ), సీడీపీఓలతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. తహసీల్దార్లు(ఏఈఆర్ఓ) తమ పరిధిలోని బీఎల్ఓలతో ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, గుర్తింపు కార్డుతో బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లాలని ఆదేశించారు. తహసీల్దార్లు(ఏఈఆర్ఓ)లు క్షేత్ర స్థాయిలో సందర్శించి.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. జన గణనలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలవడంతో తహసీల్దార్లు, ఇతర అధికారులను అభినందించారు. సమావేశంలో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు విద్యనందించడం గొప్ప అదృష్టం













**పాఠశాల నిర్వహణ తీరు ఆదర్శం**

**తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని మానసిక వికలాంగుల పాఠశాల సందర్శించిన రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**

నేటి ప్రభాతదర్శిని కరీంనగర్ జూన్ 24 :

మానసిక వికలాంగులకు విద్యనందించడం గొప్ప అదృష్టమని, వారికి విద్యతో పాటు నైపుణ్యాలను అందించి స్వావలంబన దిశగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమని రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఇతర అధికారులు మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్, డైనింగ్ హాల్, వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు, ఇతర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. మానసిక వికలాంగుల కోసం నిర్వహిస్తున్న వృత్తి విద్యా శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సందీప్ కుమార్ సుల్తానియా, విద్యార్థులు ప్రదర్శిస్తున్న ప్రతిభను అభినందించారు. విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికితీసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇవ్వడం అభినందనీయ మని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ తీరు, విద్యార్థుల సంరక్షణ, పరిశుభ్రత, క్రమశిక్షణ, అందిస్తున్న సౌకర్యాలు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. మానసిక వికలాంగుల అభివృద్ధి కోసం ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాఠశాల కార్యకలాపాలు, విద్యార్థులకు అందిస్తున్న సేవలు, ఎదురవుతున్న అవసరాలను సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు వివరించారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించాలని కోరారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ సభ్యులతో సమావేశమైన సందీప్ కుమార్ సుల్తానియా, పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల విద్య, సంక్షేమం కోసం చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్, ఆర్డీవో షర్మిల, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.